తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

సోమవారం
15 ఏప్రిల్ 2024

పేజీలు : 08







## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

- కాశిబుగ్గలో ఘనంగా జయంతి వేడుకలు
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (జనం సాక్షి) : భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ నగరం కాశిబుగ్గ లోని అంబేద్కర్ కూడలి వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిడబ్ల్యు ఎంసీ కమీషనర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ జిల్లా అధికారి భాగ్యలక్ష్మి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి సీతక్కను కలిసిన మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్

**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పలువురు నాయకులు, కౌన్సిలర్లతో కలిసి మంత్రి సీతక్కని మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందచేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్నూ, జిల్లా తాజా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఎంపిపి రామేశ్వర్ రెడ్డి , తాజా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ,బంగల్ పేట్ ఆలయ చైర్మన్ కొడుకుల గంగాధర్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (జనం సాక్షి) : నేడు (ఏప్రిల్ 15 వ తేదీ సోమవారం) కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రకటనలో తెలిపారు. అధికారులు, సిబ్బంది పార్లమెంట్ ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.



## లక్ష సెంటు గులాబీలతో అమ్మవారికి పూజలు

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవాలయంలో జరుగుతున్న వసంతోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారికి లక్ష సెంట్ మిగతా 2లో..

## బిజెపి పార్టీ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి

- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం



స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 14 , (జనం సాక్షి ) : కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ రెచ్చగొడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న బిజెపిపార్టీ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ ముందు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ జయంతిసందర్భంగా దేశప్రజ లకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతు పేద, బడుగు, బలహీన వర్గాల, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని దేశ ప్రజల కోసం ఎనలేని సేవలు చేశా రన్నారు.మన భారతరాజ్యాంగం బిజెపి పార్టీపాలనలో ప్రమాదంలోపడిందని అందుకు మనందరం కలిసికట్టు గాపోరాడి కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతుందని,మోడీని గెలిపిస్తే రాజ్యాంగాన్ని తీసివేసే ప్రమాదం ఉందని, బిజెపి 10 ఏళ్ల పాలనలో చేసింది ఏమీలేదుఅన్నారు.సేవఅనే పదానికి అర్థంతెలియని వాళ్ళు రాజకీయాల ముసుగులో భూకబ్జాలు, దోపిడీలు చేస్తున్నారని అన్నారు. అన్ని కులాలు,మతాలతోకూడుకున్న సెక్యులర్ పార్టీకాంగ్రెస్ అని, కాంగ్రెస్ పార్టీ బ్రహ్మాండంగా పరిపాలన కొనసాగి స్తుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుం దని అన్నారు. అందరూ అంబేద్కర్ బాటలో నడుస్తూ మన హక్కులను మనంకాపాడుకోవాలన్నారు. వరంగ ల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గా కడియం కావ్యను మిగతా 2లో..

# రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కృషి మరువలేనిది







● **మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత**

**బెల్లంపల్లి, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కృషి మరువలేనిది అని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా అన్నారు. ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 133 వ జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణం లోని 11 వార్డ్ లో(అంబేద్కర్ చౌక్) లో, మహనీయుని విగ్రహాలకు మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత శ్రీధర్ ఆధ్వర్యం లో దళిత సంఘ నాయకులు పూలమాలలు వేసి సేవలు స్మరిస్తూ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో 11వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాలి శ్రీనివాస్, కేశవులు,బొగ కృష్ణ, పొలగని సతీష్,పొట్ల శేఖర్, వేల్పుల ముత్తయ్య, పేదింటి శంకర్, తాడబోయిన రాజయ్య, గోలేటి రాజాలింగు, అనిల్, బబ్లు, రఘు, అనుప శ్రీను, ఆరేపెల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఏప్రిల్ 14, (జనంసాక్షి) : బెల్లంపల్లి నియోజకవర్గంలో ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, టీడీపీ ఆధ్వర్యంలో ఠాకూర్ మణి రాం సింగ్, బీజేపీ ఆధ్వర్యంలో కోడి రమేష్ ఆధ్వర్యంలో ఆయా పార్టీల శ్రేణులు పాల్గొన్నాయి. నెన్నెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గట్టు మల్లేష్ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కోణంపేటలో జర్నలిస్ట్ రాంటెంకి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.

**ఖానాపూర్ ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్ లతోపాటు అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** ఖ్యాతనపల్లి మున్సిపాలిటీలోని రెండో వార్డు జ్యోతి నగర్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జెండాను ఎస్ఐ రాజశేఖర్ ఆవిష్కరించారు.

**కాసిపేట, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** మండలంలోని కోమటి చేను బస్ స్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ సహకార సంఘం చైర్మన్ పుస్కూరి వంశీ కృష్ణారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామాటెంకి వాసుదేవ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చంద్రమౌళి, మాజీ సర్పంచ్ రామాటేంకి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం సభ్యులు బెద్దల శంకర్, దుర్గం కృష్ణ, దుర్గం సాగర్, మాసు సుధాకర్, గంధం దినేష్, సంకూరీ సురేష్, జనగామ శ్రీనివాస్, స్వామీ జాడి సతీష్, జాడి శేఖర్, రాజమల్లు,తిరుపతి, సాగర్, శ్యామ్ సుందర్, సూర్యప్రకాష్, రాజేశ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## లక్ష సెంటు గులాబీలతో
# అమ్మవారికి పూజలు

గులాబీలతో అర్చన నిర్వహించారు అంతకుముందు అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు వరంగల్ జిల్లా నాలుగు మూలల నుండి అమ్మవారి దర్శనానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు అమ్మవారి దర్శనం చేసుకుని తమ మనసులో మొక్కుకున్నారు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు

## బిజెపి పార్టీ కుట్రలను
# ప్రజలు తిప్పికొట్టాలి

అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలను కంటికిరెప్పలా కాపాడుకుంటా నన్నారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేష న్ రాష్ట్రఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న,ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి,నాయకులుచింతకుంట్ల నరేందర్ రెడ్డి,సింగపురం వెంకటయ్య,బూర్ల శంకర్, రాపోలు మధుసూదన్ రెడ్డి, నీల గట్టయ్య,పోగుల సారంగపాణి, మామిడాల లింగా రెడ్డి, తోట వెంకన్న, చేపూరి వినోద్,నరసింహులు, వెంక టస్వామి, మునిగల రాజు, ఐలోని సుధాకర్, మార్క శ్రీనివాస్, గుజ్జరి రాజు,రాఘ వరెడ్డి,గట్టు రమేష్, పెసరు సారయ్య, జీడి ప్రసాద్,స్వామి నాయక్,పాల్గొన్నారు.

## అభ్యర్థులకు భోజన వసతి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు ఆదివారం శాఖ గ్రంథాలయంలో ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. బెల్లంపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ డాక్టర్ తోడే వంశీకృష్ణ జ్ఞాపకర్తం సోదరుడు వెంకట కృష్ణా రెడ్డి, తల్లి పద్మారెడ్డి సహకారంతో ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. అమ్మఒడి ఎన్జిఓ ఆధ్వర్యంలో అభ్యర్థులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అమ్మఒడి సభ్యులు బ్రాంచ్ మేనేజర్ హనుమండ్ల మధుకర్, సభ్యులు సువర్ణ, నారాయణ, గన్నెవరం తిరుమల చారి, రంగ సురేష్, రొడ్డ హరీష్, లెంకల శ్రావణ్ కుమార్, ఎండీ యూసుఫ్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ బాలుడు మృతి



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 14(జనం సాక్షి) :** రోడ్డు ప్రమాదానికి గురైన ఓ బాలుడు ఎంజీయం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం. భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామానికి చెందిన బానోత్ రాహుల్(16) అనే బాలుడు తన ద్విచక్ర వాహనంపై ఈనెల 12న హుస్నాబాద్ వైపు నుంచి ముల్కనూర్ వైపు వస్తుండగా ముల్కనూర్ వైపు నుంచి మంగళపల్లికి వస్తున్న ట్రాక్టర్ అతి వేగంగా ఆజాగ్రత్తగా వస్తూ ఒక్కసారిగా మంగళపల్లి వైపు తిప్పడంతో ద్విచక్రవాహనం పై ఉన్న రాహుల్ సడక్ బ్రేక్ వేసి ముందు ఉన్న ట్రాక్టర్ ట్రాలీ వెనుక భాగంను ఢీకొని కిందపడిన ఘటనలో తీవ్రంగా గాయపడిన రాహుల్ చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీయం ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతున్న రాహుల్ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి ఖానోతు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రమాదంలో కాళ్లు కోల్పోయిన శ్రీనివాస్‌కు తోటి మిత్రుల సాయం



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 14 , (జనం సాక్షి) :** మూడు వారాల క్రితం శాతవాహన ఎక్స్ ప్రెస్ రైలు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన సాంబారి శ్రీనివాస్ కు సహా విద్యార్థులు, తోటిమిత్రులు 84 వేల రూపాయలు సహా యం అందజేసి తమవంతు చేయూతనందించారు. తన మిత్రుడు సాంబారి శ్రీనివాస్ పరిస్థితి తెలిసి చలిం చిన తన చిన్ననాటి మిత్రులు సహ విద్యార్థి అయిన మంగు వేదప్రకాశ్ ఆధ్వర్యంలో 1990 – 91 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు, మిత్రులు నాలుగు వారాలుగా రెగ్యులర్ గా ఫాలోఅప్ చేసి సేకరించిన 84వేల రూపాయలను మిత్రుడు శ్రీనివాస్ అందించారు. ఈసందర్భంగా మంగు వేద ప్రకాష్ మాట్లాడు తూ తమది చిన్న సహాయమేకాని శ్రీనివాస్ తన రెండు కాళ్లు లేని తన భవిష్యత్తుపై భరోసా కలిగించే, తన జీవనపోరాటంలో ఒక ధైర్యాన్ని నింపే చిన్న ప్రయత్నం తమది అని అన్నారు.శ్రీనివాస్ తన బాల్య స్నేహితుల ఆదరాభిమానాలకు ఖిన్నుడై ఆనంద భాష్పాలలో తడి సిన ఆ దృశ్యం అక్కడున్న అందరి హృదయాలను ద్రవింపజేసింది. ఈ చేయూతలో పాలు పంచుకున్న మిత్రులు మంగు వేదప్రకాశ్, దొంతవెంకటేశ్వర్లు, సము ద్రాల సారంగపాణి, మహమ్మద్,ఫసలీ పాషా, చిలగాని విజయ్,తిరుపతి, ప్రభాకర్,గట్టు శ్రీనివాస్,గట్టు మధు, పార్శి భువనేందర్, సురేష్ రెడ్డి, రాజేశ్వరీ, చింతకుంట్ల లక్ష్మీ, కౌకోటి అన్నపూర్ణ, పావని తదితరులు వచ్చి శ్రీనివాస్ కు ధ్కైర్యం కలిగించేలా మిత్రుల చేయుతను గ్రామ ప్రజలు అభినందించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత



**బెల్లంపల్లి, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని ఆదివారం సీజ్ చేసినట్లు బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ ఎస్సై జగదీష్ గౌడ్ తెలిపారు. ఎటువంటి అనుమతులు బిల్లులు లేకుండా రవీందర్ కు చెందిన లారీలో ఇసుకను రెబ్బెన నుంచి మంచిర్యాల తరలిస్తుండగా బోయపల్లి వద్ద పోలీసులు లారీని స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## నేడు సదరం క్యాంపు

**మల్హర్, ఏప్రిల్ 14(జనంసాక్షి) :** సోమవారం రోజు భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రి లో సదరం క్యాంపు జరుగుతుంది.మండల పరిధి లోని వికలాంగులు సదరం స్లాట్ బుక్ చేసుకున్న వారందరు, మీ సేవా రసీదు తో భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రి కి రావాలని డి ఆర్ డి వో అధికారులు ఒక ప్రకటన లో తెలియ జేశారు.

## అల్పాహారం పంపిణీ



**బెల్లంపల్లి, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కూలీలకు, పేదలకు ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు. బెల్లంపల్లి మార్కెట్ చౌరస్తా వద్ద 300 మంది పైగా భవన నిర్మాణ కార్మికులకు కూలీలకు, నిరుపేదలకు ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉదయం 8 గంటలకు అల్పాహారం పంపిణీ కార్యక్రమం ఉంటుందని, వాకర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలు సిద్ధాంతాలు
# నేటి యువత కొనసాగించాలి


చిట్యాలలో..


ఏటూరు నాగారంలో..


డోర్నకల్‌లో..

**చిట్యాల ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** అంబేద్కర్ ఆశయాలు సిద్ధాంతాలు నేటి యువత ముందుకు కొనసాగించాలని జెడ్పిటిసి గొర్రె సాగర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య ,ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అద్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య, జెడ్పిటిసి గొర్రె సాగర్ , ఎస్సై జి శ్రావణ్ కుమార్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ టు దబ్బెట అనిల్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యాదర్శి గుర్రపు రాజేందర్, జిల్లా సాంస్కృతిక కార్యాదర్శి జన్నే యుగేందర్ ,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అంబాల అనిల్ ,కట్కూరి నర్సయ్య, జిల్లా మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొంరు, కోఅప్షన్ సభ్యులు రాజ్ మహ్మద్, పాముకుంట్ల తిరుపతి, వేల్పుల రాజ్ కుమార్ ,కట్కూరి మొగిలి, గుర్రం చందు, బుర్ర వెంకటేష్, ఆరేపెల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ఏటూరు నాగారం, ఏప్రిల్ 14(జనంసాక్షి) :**
భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరునిదని టిఎమ్ఎమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టీయూడబ్ల్యూజే, ఐజేయు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గంపల శివకుమార్ అన్నారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరంప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి అఫ్జల్ పాషా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వావిలాల స్వామి, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, తెలంగాణ మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, నేతకాని హక్కుల పోరాట సమితి, బీసీ హక్కుల పోరాట సమితి, డీఎస్పీ, అంబేద్కర్ వాదులు, మేధావులు, నాయకులు నామకరం చందు గాంధీ, చిటమట రఘు, దావూద్, బోడ సత్యం, మామిడి లాలయ్య, గోగు మల్లయ్య, వావిలాల చిన్నల్లయ్య, జాడి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండ, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** అంబెద్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నేతృత్వంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల పార్టీ అద్యక్షుడు బక్కి అశోక్ ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ బండి శివకుమార్ ,ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు ,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి ,అభయాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకన్న ,కుసుమ చెన్నకేశవులు ,ఈదునూరి సాయికృష్ణ ,బొమ్మెరబోయినా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు టౌన్, ఏప్రిల్ 14 ( జనం సాక్షి) : అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ గారి చిత్ర పటానికి బీజేపీ ఎస్సీ మోర్చా తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కొలుపుల శంకర్, పల్లె కుమార్, అలిసేరి రవిబాబు, కస్తూరి పులేందర్, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, గడల శేఖర్, ఆర్.రాజకుమార్,గట్ల భరత్, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్/కురవి, ఏప్రిల్ 14 (జనం సాక్షి) : కురవి మండలం నేరడ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు ఇరుగు వెంకన్న ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అంబేద్కర్ యూవజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామెలు, ఎంపీపీ గుగులోతు పద్మావతి రవి నాయక్, నేరడ మాజీ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, ఆశ వర్కర్స్ ఎలిశాల సునీత , జిలకర సుజాత , గిరాగని ప్రమీల ,చీమ్లా తండా జీపీ కార్యదర్శి శ్రావణి, అంబేద్కర్ యువజన సంఘం మహిళా నాయకురాలు నిరుడు లలిత, అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు కడియం భగత్, మట్టి ఉపేందర్, పోలేపాక ఉపేందర్, ఇరుగు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**కాటారం ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** కాటారం మండలం గంగారంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగారం ఎంపీటీసీ చీర్లతిరుమల తిరుపతి రెడ్డి కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల రమేష్ సర్పంచ్ గంగారం మాజీ సర్పంచ్ తేప్పల దేవేందర్ రెడ్డి.ఉప సర్పంచ్ సేన సమ్మయ్య వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 14(జనంసాక్షి) : గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు తోడేటి అశోక్ అధ్యక్షతన జయంతి వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గనపాక సుధాకర్, ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి, అనీల్ యాదవ్, ఉపాధ్యక్షుడు గుజ్జ ప్రేమ్, కార్యదర్శి జక్కి వికాస్ రాజ్, కోశాధికారి కుమ్మరి రామ్, తరుణ్ మహారాజ్, సీనియర్ సలహాదారులు చిలుకబత్తిని లూకాస్, జక్కి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విగ్రహాలకు పూలమాలలు సమర్పించి బైక్ ర్యాలీ ఎంజీఎం సర్కిల్ నుండి హనుమకొండ అంబేద్కర్ స్టాచ్ వద్ద చేరుకొని అక్కడ ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ భూమల అంబేద్కర్, అంబేద్కర్ భవన్ కమిటీ అధ్యక్షులు నీలం మల్లేశం వార్డు పెద్దమనిషి కడారి కుమార్ ఒక రవ్వబాయి మహిళా మండలి అధ్యక్షురాలు తరాల రాజమణి రిటైర్డ్ టీచర్ గుడి పడి బిక్షపతి ఆఫీసర్ నీల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 14 (జనం సాక్షి) :** ముల్కనూర్‌లో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ సభ అధ్యక్షులు మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జెడ్పిటిసి వంగ రవి, మండల అంబేద్కర్ ఉత్సాహ కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళి అర్పించారు. ప్రొఫెసర్ ఆర్ ఇ సి నంద కిషోర్, ఎంపీపీ జక్కుల అనిత, ఉత్సావా కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి, జడ్పిటిసి వంగ రవి, ప్రొఫెసర్ వీరన్న నాయక్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే కొప్పూర్ అంబేద్కర్ భవనంలో కొప్పూరు గ్రామ శాఖ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ముల రవీందర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వనాథ్ కాలనీ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం మాజీ సర్పంచ్ వల్లెపు అనిత రమేష్,అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు.


ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో..


వరంగల్ కరీమాబాద్‌లో..


భీమదేవరపల్లి ముల్కనూర్‌లో..


నెక్కొండలో..

## జనహిత అన్నపూర్ణ ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంల్క్ ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 239 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో దాతలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి చొప్పదండి దుర్గ భవాని, కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఎండీ గౌస్ కాంగ్రెస్ నాయకులు, జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు అక్షయ్, సాయి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 14, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం అమ్మఒడి ఎన్జిఒ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిం చారు. అన్న దాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతంగా చేపట్టారు. కార్యక్రమం సూర శంకరయ్య జ్ఞాపకర్థం వారి కుటుంబ సభ్యుల పూర్తి సహకారంతో అన్నదానం చేశారు. బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తా పల్లేటూరి బస్టాండ్ నందు యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశారు.

## ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట



**డోర్నకల్, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం లింబ్యాతండా గ్రామ పరిధిలోని లచ్చతండా రామ్ సింగ్ స్వామి సన్నిధిలో ఆయురారోగ్యాలతో పశు సంపద, పాడి పంటలతో పచ్చగా గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీ పుల్లు బాబాజీ ఆలయ కమిటీ ట్రస్టు, ఆలయ ప్రధాన పూజారులు గుగులోత్ మాన్సింగ్ బావోజీ, గుగులోత్ లచ్చు బావోజీ ఆధ్వర్యంలో డిజె సప్పట్లు, ఆటపాటలతో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్త మహాశయులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత బాదావత్ బద్దు నాయక్ దంపతులు కుటుంబ సభ్యులు,శ్రీ పుల్లు బాబాజీ ట్రస్ట్ ఆలయ కమిటీ సభ్యులు, హిందూ బంధువులు, గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు పాలకుర్తిలో ముఖ్య నాయకుల సమావేశం

**పెద్దవంగర ఏప్రిల్ 14(జనం సాక్షి) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో వరంగల్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 14 (జనం సాక్షి)** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్లో మొట్ట మొదటిసారి ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, జనరల్ సెక్రెటరీ బొల్లారపుసదయ్య ,కోశాధికారి బోళ్ల అమర్ ఉపాధ్యక్షులు గోకరపు శ్యామ్ కుమార్ ,బొడిగె శ్రీను,జాయింట్ సెక్రెటరీలు సంపేట సుధాకర్ ,పోడిశెట్టి విష్ణువర్ధన్ ,కార్యవర్గ సభ్యులు మంచాల రాజు తో పాటు సీనియర్ జర్నలిస్టులు రోజనాల శ్రీను, నిమ్మకురి శ్రీనివాస్ శర్మ, కంకణాల సంతోష్ , సదానందం తదితరులు హాజరయ్యారు

## డా.బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరం కృషి చేయాలి ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**నెరడిగొండ ఏప్రిల్14 (జనం సాక్షి )**భారతదేశ బడుగు బల హీన వర్గాల ప్రజలకు దశ దిశ నిర్దేశించిన అం దరి దేవుడు డా.భీంరావు రాంజీ అంబెడ్కర్ అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. ఆదివారం రోజున రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరిం చుకుని బోథ్ నియోజకవర్గ పరిధి,లోని పలు మండల కేంద్రాల్లోని అంబెడ్కర్ చౌరస్తాలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ తోపాటు పలువురు ప్రముఖ నేతలు పాల్గొని బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబెడ్కర్ భారత దేశానికి ఎన్నో సేవలు చేశారు. అంట రానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కు లను ప్రసాదించిన అంబెడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలనీ పేర్కొన్నా రు.అయన చూపిన మార్గంలో నడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండల సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బీఆర్ అంబేద్కర్ జయంతి



**బజార్ హత్నూర్ ( జనం సాక్షి ):** మండల కేంద్రంలోని గినూర్ గ్రామంలో డా.బీఆర్ అంబే ద్కర్ జయంతి ని బుద్ధ సంఘం సభ్యులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచ్ కృష్ణ ఉపసర్పంచ్ వినోద్ బాలాజీ సింగ్ దేవేందర్ నారాయణ బుద్ధ సంఘం సభ్యులు సత్యనారాయణ యాదవ్ సురేష్ ప్రభాకర్ సంపత్ సంతోష్ సతీష్ సిద్ధార్థ ప్రవీణ్ నవీన్ అరుణ్ ఆశీష్ విజయ్ గంగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్రా14 ,జనంసాక్షి,,** రాజ్యాంగకర్త డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డీ.వో. రత్నక ళ్యాణి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజేశ్వర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొ న్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలో కలెక్టర్ పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, అర్.డీ.వో రత్నకళ్యాణి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాలు అడ్డుకోవడం పై బహిరంగ చర్చకు సిద్ధమా

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ రెడ్డి మండలాధ్యక్షుడు హరిబాబు



**ఖానాపురం ఏప్రిల్14జనం సాక్షి** అభివృద్ధి పథకాలను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అడ్డుకోవడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు మాటలు మాట్లాడడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,మండలాధ్యక్షుడు హరిబాబు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరిస్తూ అధికారం చేపట్టగానే సంక్షేమ పథకాలు అమలు చేస్తామనివివరించడం జరిగిందని తెలిపారు. ఆరోజు ప్రకటించిన విధంగానే కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రోజు మహిళలకు ఉచిత బస్సు, గృహలక్ష్మి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉద్యోగాలు, అమలు చేయడం జరుగుతుంది అన్నారు. అది చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి డిపాజిట్ కూడా దక్కదు అని ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిచ్చి పట్టిచిల్లర మాటలు మాట్లాడుతున్నారని వారు అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ హయాములోగత శాసనసభ్యులు తీసుకువచ్చిన జీవోలుకు సంబంధించిన బీటీ రోడ్లు సిసి రోడ్లకు పూర్తి బాధ్యత వారే తీసుకుని సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు చేయించాలని అని వారుఅన్నారు. మండలంలోని ఒక ప్రాంతంలో గెలిచిన అభ్యర్థి మండలానికి బాసు లాగా ఏలుతున్నాడు కానీ అతను గెలిచిన ప్రాంతానికి నేటి వరకు కూడా రోడ్డు వెయ్యలేని దౌబాగ్య పరిస్థితిలో ఉన్నవారు ఈరోజు మాట్లాడడంసిగ్గుచేటు అన్నారు.ఉన్న పదిమంది బిఆర్ఎస్ నాయకులు దిక్కుతోచని పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులపై బిఆర్ఎస్ నాయకులు చిల్లర మాటలుమాట్లాడుతున్నారు అన్నారు.కనీస వ్యవసాయంపై పరిజ్ఞానం లేనిమండల నాయకుడు పాకాల సరస్సు కింద పంటలు ఎండుతున్నాయని నీళ్లు అందడం లేదని ఎద్దేవ చేయడంసిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పాకాల కింద ప్రతి ఎకరాకు చివరి ఆయకట్టుకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తున్నా మనిఅన్నారు. కనీసం బిఆర్ఎస్ పార్టీ హయాంలోకాలువల పనులు చేపించిన దాఖలాలే లేవన్నారు.కనీసం వర్షాకాలంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చివరి ఆయకట్టుకు నీరందించలేని దౌర్భాగ్య పరిస్థితిబిఆర్ఎస్ పార్టీ నాయకులది అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో దళితులను ఎస్సీలను ఎస్టీలను రైతులను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేఅన్నారు. దళితులకు దళిత బంధు ఇస్తామని బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి ఆన్లైన్ చూపియడం లేదని ఎలక్షన్ కోడ్ పద్దని త్వరలో అకౌంట్లో వస్తాయని దళితులను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు.కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లోఅనేక సంక్షేమ పథకాలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముస్తఫా, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, శ్రీనివాస్,మండల నాయకులు పల్నాటి శీను, దేవినేని వేణు, ఎంపీటీసీ పూల్ సింగ్ ,బొమ్మగాని నవీన్ గౌడ్,రాజు, సాంబయ్య, నర్సింహ ,విద్యా సాగర్, రాములు ,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వల్లే పేద వర్గాలకు సంక్షేమ ఫలాలు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్





**భైంసా ఏప్రిల్ 14 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, భైంసా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వల్లే పేద వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం బైంసాలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకురాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు ఉంటుందన్నారు.పేద కుటుంబంలో పుట్టి స్వాతంత్ర ఉద్యమ సమయంలో భారతదేశంలోనే ఉన్నత విద్యావంతుడైన ఒకే ఒక వ్యక్తి అంబేద్కర్ అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు అనవసరపు ప్రచారాలు చేస్తున్నాయని ఎట్టి పరిస్థితుల్లో రాజ్యాంగ మార్పు ఉండబోదన్నారు. ఆయన రచించిన రాజ్యాంగమూలంగా ప్రపంచంలోనే గౌరవప్రదమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశానికి గౌరవం దక్కిందన్నారు. ఓటు హక్కుతో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు ఏర్పడడం రాజ్యాంగం వల్లేనన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో, సత్య సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రసాద వితరణ లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ అభివృద్ధి కమిటీ కమిటీ సాయిలు మైసేకర్, భీమ్రావు డోంగ్రే, శంకర్ చంద్రే, గౌతమ్ పింగ్లె, గంగాధర్, ప్రసంజిత్, బిజెపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బి గంగాధర్, నాయకులు రమేష్, భీమ్రావు సోలంకి, బాలాజీ పటేల్, వడ్నప్ శ్రీనివాస్, తూమొల్ల దత్తాత్రి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 14(జనంసాక్షి ):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు జిల్లాలోని ఆర్టీసీ చౌరస్తా కూడలి వద్ద ఉన్న డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి కె. దయానంద రాణి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీఏఓ వినోద్ కుమార్, కార్మిక శాఖ అధికారి కుమారస్వామి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుగు ణాకర్ రాజు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ మధు, వసతి గృహ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మల్హర్, ఏప్రిల్ 14(జనంసాక్షి)** మండల పరిది లో డాక్టర్ బి ఆర్ అం బేద్కర్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రుద్రారం లో మం డల కాంగ్రెస్ అధ్యక్షులు బడితేల రాజయ్య, తాడి చర్ల లో ఆల్ వెల్ఫేర్ సొసైటీ ఐదు జిల్లా ల అధ్యక్షులు చింతల కుమార్ యాదవ్ ,ఎమ్మార్పిస్ మండల అధ్యక్షులు నరేష్ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుచు అంబేద్కర్ అందరి వాడని, ఆయన ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి అని అన్నారు. నాచారం గ్రామం లో అంబేద్కర్ విగ్రహనికి భూమి ఇచ్చిన గాదె లక్ష్మ య్య, బంక శ్రీనివాస్ ను శాలువా తో సన్మానించారు. అనంతరం అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులరిపించారు. ఎమ్మార్పిస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జీవిత చరిత్రను డిజే పాటలతో స్మరించుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫ్ ఆర్ సొసైటీ కాళేశ్వరం జోనల్ కార్యదర్శి రావుల మొగిలి, జిల్లా ఉపాధ్యక్షులు కేశరపు సురేందర్, నాచారం గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు కన్నూరి అశోక్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దొగ్గేలా సంపత్, పిఏసిఎస్ డైరెక్టర్స్ వొన్న తిరుపతి రావు, సంఘము రమేష్ ,మాజీ వార్డు సభ్యులు కుంట సదానందం ముదిరాజ్, ఎమ్మార్పిస్ జిల్లా ఉపాధ్యక్షుడు తాండ్ర దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించి వరిదాన్యం కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్14,జనంసాక్షి,,** నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ముధోల్ మండలం బోరే గాం, ఎడ్ బిడ్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, గోదాం ను ఆయన సందర్శించారు. ధాన్యం, గన్నీ, టార్పా లీన్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాటా ్లడుతూ, ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయడం జరుగు తుందని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎం ఎస్ పి కంటే తక్కువకు కొనుగోలు చేయరాదన్నారు. తేమ శాతం 17 లోపు ఉండాలని అన్నారు. రైతుల నుండి తక్కువ ధరలకు వరి కొనుగోలు చేయవద్దని ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తక్కువ ధరలకు ఆహార ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు, వ్యాపారుల ట్రేడ్ లైసెన్సులను రద్దు చేసి బ్లాక్‌లిస్ట్‌లో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. కొనుగోలు కేంద్రాలలో వేయింగ్ మిషన్, ప్యాడి క్లీనర్, టార్పా లీన్, గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకో వాలని సూచి ంచారు. ప్రతి బ్యాగ్ లో 40కేజీల 580 గ్రాముల ధాన్య ం ఉండాలని అన్నారు. ఎండాకాలం నేపథ్యంలో రైతులకు ఇబ్బ ందు లు కలుగకుండా ప్రతి కేంద్రంలో త్రాగునీరు, టెంట్ ఏర్పాటు చేయా లని అన్నారు. ప్రతి రైతు ఆధార్, బ్యాంక్ ఖాతా, పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీలు, ఫోన్ నెంబర్ తప్పనిసరి అందజేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్ డిఓ కోమల్ రెడ్డి, డిఆర్ డిఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డి సిఓ నర్సయ్య, మార్కెటింగ్ ఎడి అశ్వాక్, పౌర సరఫరాల శాఖ అధికా రులుశ్రీకళ, నందిత ,ఇతర అధికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# అడవిలో తీగలు అమర్చిన వారికి రిమాండ్ చేసిన పోలీసులు

**పలిమెల, ఏప్రిల్ 14 (జనంసాక్షి)** అటవీ జంతువుల కోసం ఉచ్చులు మరియు విద్యుత్ తీగలు ఏర్పాటు చేసిన ముగ్గురిని రిమాండ్ చేసి జైలుకి పంపించారు పలిమెల పోలీసులు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాటారం గ్రామానికి చెందిన డోలి వికాస్, గంట రత్నాకర్, గంట కార్తిక్ లు గత వారం పంకెన గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో జంతువుల కోసం ఉచ్చులను బిగుస్తున్న వీరిని అటవీ అధికారులు పట్టుకోడానికి ప్రయత్నించారు. తప్పించుకొని పారిపోయిన వీరిని పలిమెల పోలీసులు కాటారంలో అరెస్ట్ చేసి పలిమెల స్టేషన్ కి తరలించామని, అటవీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి జైలుకి తరలించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పలిమెల ఎస్సై తమాషా రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలని దృష్టిలో ఉంచుకొని అడవి ప్రాంతాలలో కూంబింగ్ లు నిర్వహించడం జరుగుతుంది అదే విధంగా అటవీ అధికారులు అటవీ సంరక్షణకై రాత్రి పగలు తేడా లేకుండా విధి నిర్వహణ నిమిత్తం అడవిలో తిరుగుతుంటారు. ఇటీవల నస్తూరి పల్లి (కాటారం మండలం) అడవిలో జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని ప్రజలను ఉద్దేశించి అడవి జంతువుల కోసం తీగలు అమర్చినట్లు అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాచారాన్ని పోలీసులకు తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అలాగే వారికి తగిన పారతోషికం ఇస్తామని తెలియజేశారు. ఈ విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదు అని చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉచ్చులు బిగించే విషయంలో ప్రతి ఒక్కరినీ రిమాండ్ చేసి జైలుకి పంపిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా మరల అదే నేరానికి పాల్పడినట్లు అయితే పిడి యాక్ట్ ఉపయోగిస్తామని తెలిపారు. వీరిని రిమాండ్ చేయడంలో ఎస్సై పలిమెల తమాషా రెడ్డితో పాటు కానిస్టేబుల్స్ క్రాంతి కుమార్, వెంకట్ రెడ్డిలు, హెూం గార్డ్ తిరుపతి మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన జెడ్పిటిసి



**చిట్యాల ఏప్రిల్ 14 (జనంసాక్షి)** ఇటీవల వివిధ గ్రామాలలో మృతి చెందిన కుటుం బాలను జెడ్పిటిసి గొర్రె సాగర్ పరామర్శించి తమ సంతాపం తెలిపారు. మండల కేంద్రంలోని వెం కట్రావుపల్లి( సి )గ్రామంలో నాంపల్లి సదయ్య, శనిగరం బద్ది పోచమ్మ, జూకల్ గ్రామంలో కురుమిళ్ళ రాజయ్య, కొత్తపేట గ్రామంలో జాలిగపు సాయిలు కుటుంబాలను పరామర్శించి తమ సంతాపం తెలిపారు. వారి వెంట మాజీ ఎంపిటీసీ పిట్ట సురేష్, యూత్ మండల అధ్య క్షుడు తౌటం నవీన్, పుల్ల సుమన్, కనకం తిరుపతి, సతీష్, జూకల్ ఎంపిటీసీ జంబుల తిరు పతి, మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, దొడ్డే శంకర్, జాలిగపు తిరుపతి, బొమ్మన వేణి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఖానాపూర్ ఏప్రిల్ 14 (జనంసాక్షి )**పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన ఉప్పు నవీన్ బెహరాన్ దేశంలో ఈనెల ఏడవ తేదీన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాన్ని చూసిన స్థానిక ఐదవ వార్డు కౌన్సిలర్ పరిమి లత సురేష్ చలిం చిపోయారు. వెంటనే స్పందించి రూ.5000/- రూపాయల నగదును వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకుడు షబ్బీర్ పాషా, తదితరులు ఉన్నారు.

# డా,,బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడుదాం

## ఎమ్మెల్యే యేలేటి



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్డా14 జనంసాక్షి.,**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో గల స్థానిక ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బిజెఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారు మాట్లాడుతు ప్రపంచ మేధావి భారతరత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అతి పేద కుటుంబంలో జన్మించిన ఆయన ప్రపంచానికి మార్గ దర్శనం చేసిన వ్యక్తిగా ఆయన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, ఆదిలాబాద్ పార్లమెంటు కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య,రాష్ట్ర నాయకులు రావుల రామ్నాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్ రెడ్డి, మెడిసెమ్మే రాజు, శ్రీగాడే విలాస్, కుమ్మరి వెంకటేష్,చరణ్ మౌర్య, సంతోష్, జుట్టు రమేష్, మహేష్, లింగన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు .

# నవభారత రాజ్యాంగ నిర్మాత : డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**మంగపేట ఏప్రిల్ 14( జనంసాక్షి)** మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్య దర్శి బసారికారి హరి కృష్ణ అధ్యక్షతన డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ...అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచమే ధావిగా,నవభారత రాజ్యాంగ నిర్మాతగా, రాజకీయ దురంధరుడుగా, న్యాయశాస్త్ర పారంగతునిగా, గొప్ప పార్లమెంటేరియన్ గా, పరిపాలనాదక్షునిగా ప్రజల అభిమానాన్ని ,మన్ననలను చూరగొన్న మహా మనీషి ఒక ఆశాజ్యోతి ,ఒక చైతన్య కిరణం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,మండల నాయకులు,అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు,వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వేళ ట్రైసిటి లో సంచరించిన సిపి



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 14 (జనం సాక్షి)** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం అర్ధరాత్రి ట్రై సిటీలో పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా సంచరించారు. ఈ సంద ర్భముగా నగరంలో అర్ధరాత్రివేళ పోలీస్ అధికారుల పనితీరుతో పాటు జన సంచా రం తీరు, నిబంధనలకు అనుగుణంగా వ్యాపారస్తులు సమయ పాలన పాటిస్తున్నారా లేదా అని పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా కొద్ది మంది యువత తమ ద్విచక్ర వాహనాల సైలెంసర్లను అధిక శబ్దం వచ్చే విధంగా మార్పు చేసి నిశి రాత్రి వేళల్లో పెద్ద శబ్దాలతో రోడ్లపై వాహనాలు నడుపుతున్నట్లుగా పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదులు అంద డంతో స్వయంగా రంగంలోకి దిగిన పోలీస్ కమిషనర్ ప్రధాన రోడ్ల మార్గాలపై నజర్ పెట్టడంతో పాటు ప్రత్యేక తనిఖీల నిర్వహణకు సిపి అధికారులకు ఆదేశాలు జారీచేసారు. అదే విధంగా ద్విచక్ర వాహనము సైలెన్సర్ మార్పు చేస్తే సంబందిత వాహనదారులపై జరిమానాలతో పాటు, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. ఇలాంటి చర్యలకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహి ంచవద్దని.. పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించారు. రాత్రుల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై సిపి ఆరా తీశారు.. సిపి వెంట ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్ వున్నారు

# బిఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలి

## 4వ క్లస్టర్ ఇంచార్జ్ మాలోతు రమేష్ నాయక్



**స్టేషన్ ఘన్ పూర్ , ఏప్రిల్ 14 , ( జనం సాక్షి ) :**వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎం పీ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకో వాలని నాలుగు గ్రామాల క్లస్టర్ ఇంచార్జ్ మాలోతు రమేష్ నాయక్ కోరారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం చిల్పూర్ మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామములో క్లస్టర్ ఇంచార్జి మాలోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో పార్లమెంటరీ సన్నహాక సమావేశంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్య కర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాలోతు రమేష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోవడం తో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని అన్నారు. మతతత్వ బిజెపి పార్టీకి ఓటు వేయకూడద ని ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఆనాడు బిఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సరిపడా కరెంటు, సాగునీటి సౌకర్యం కల్పిం చడంతో మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ నాయకత్వంలో రైతులంతా సంతోషంగా ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో పంట పొలాలు ఎండి పోయి రైతులు అనేక ఇబ్బం దులు పడుతున్నారని అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేలా నాయకులు ,కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అందరం ఒక్కటై తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా సాధించు కున్నామొ ఎంపీ అభ్యర్థులను కూడా అలా గెలిపించుకోవాలని అందుకు నాయకులు కార్యక ర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో4 వ క్లస్టర్ ఇంచార్జి మాలోతు రమేష్ నాయక్, గ్రామ క్లస్టర్ ఇంచార్జి బాపు రెడ్డి, మాజీ అధ్యక్షుడు మచ్చ మల్లేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్,సాధం విష్ణు, సాధం రఘు,రాజశేఖర్ రెడ్డి,కర్ర మల్లారెడ్డి,సాధం గట్టుమల్లు, గిరాబోయిన లింగన్న ,యాదగిరి, మల్లం రవి, బుస్సా యాదగిరి, మల్లేష్, గద్ద రాజు, నరేష్, కిషన్ రెడ్డి, ఆవుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయా సాధన కోసం కృషి చేయాలి చేకుర్తే శంకర్



**మహదేవపూర్ ఏప్రిల్ 14 ( జనం సాక్షి)** మహదేవపూర్ మండలంలో ఏడపల్లి గ్రామా నికి చెందినచెకుర్తే శంకర్ మహదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శి చేకుర్తే శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎడపల్లి ప్రధాన రహదారి కూడలి వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాల ర్పించారు. ఈ సందర్భంగా మహ దేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేకుర్తే శంకర్ మాట్లాడుతూ. భారతీ యుల రాజ్యాంగాన్ని ఇన్ని హక్కులను కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఉన్నత విద్యను చదివి ప్రపంచంలోనే ఒక గొప్ప వ్యక్తిగా ఎదిగాని అన్నారు. అలాగే బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ఒక మహోన్నతమైన మహానీయుడని ఆయన సేవలు మర్చిపోలేని ఉన్నత విద్యను చదివి ప్రపంచంలోనే ఒక గొప్ప వ్యక్తిగా ఎదిగారని భారతీయులకు రాజ్యాంగం ద్వారానే ఇన్ని హక్కులను కల్పించిన మహానీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి చిన్న లక్ష్మయ్య . మాజీ ఉప సర్పంచ్ చేకుర్తే శ్రీనివాస్. కుమ్మరి గట్టయ్య వావిళ్ళ సమ్మయ్య కుమ్మరి రాయమల్లు చేకర్తె రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో అత్యంత ప్రభావశీనుడైన వ్యక్తి అంబేద్కర్



**బచ్చన్నపేట ఏప్రిల్ 14( జనం సాక్షి)** ప్రపంచంలోనే అగ్ర దేశమైన అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ సర్వే ప్రకారం ప్రపంచంలోనే అత్యంత ప్రభావశీయుడైన వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. బాబు జగ్జీవన్ రావు విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు కంత్రి సత్తయ్య అన్నారు. ఆదివారం ప్రపంచ మేధావి బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు బచ్చన్న పేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , గొప్ప ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్తగా అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన మహా గొప్ప నేతగా కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అన్ని దేశాల రాజ్యాంగాలను అనుసరించి భారతదేశ అత్యున్నత రాజ్యాంగ నేతగా పేరుపొందిన మహా మేధావి అన్నారు . భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన దీశాలి దళితుల హక్కుల కోసం పోరాడి, సామాజిక ఉద్యమాల్లోనూ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అణగారిన వర్గాల కోసం తన కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా అంటరాని తనం పై శతాబ్దాలనాటి వివక్ష మరి అ ణిచివేతకు వ్యతిరేకంగా పోరాడారు అని అన్నారు ఈ కార్యక్రమంలో అల్వాలఎల్లయ్య, పైసా రాజశేఖర్ , అల్వాల రాజు, నల్లగొని బాలకిషన్ గౌడ్, అఖిల్ మాల , అల్వాల రమేష్, తమ్మడి మ హేందర్, క్రాంతి కుమార్, కిష్టయ్య, కర్రే రాజు, కర్రె నరేష్, కర్రె శ్రీనివాస్, అల్వాల అజయ్, అబ్బ సాయిలు, నర్సింగ శివకుమార్, స్టాలిన్, లక్ష్మణ్, ప్రవీణ్, ఇరుగు మహేందర్, చెరుకూరు శ్రీనివాస్, అల్వాల ఉప్పలయ్య, శ్రీకాంత్, కార్తీక్,తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పార్టీ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం



**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 14 , (జనం సాక్షి ) :** కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ రెచ్చగొడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చా లని కుట్రలు పన్నుతున్న బిజెపిపార్టీ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ ముందు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబెద్కర్ జయంతి సందర్బంగా దేశప్రజ లకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతు పేద, బడుగు, బలహీన వర్గాల, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని దేశ ప్రజల కోసం ఎనలేని సేవలు చేశారన్నారు.మన భారతరాజ్యాంగం బిజెపి పార్టీపాలనలో ప్రమాదంలో పడిందని అందుకు మనందరం కలిసికట్టు గాపోరాడి కాపాడు కోవలసిన అవసరం ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతుందని,మోడీని గెలిపిస్తే రాజ్యాంగాన్నితీసివేసే ప్రమాదంఉందని,బిజెపి 10 ఏళ్ల పాలనలో చేసింది ఏమీలేదుఅన్నారు.సేవఅనే పదాని కి అర్థంతెలియని వాళ్ళు రాజకీయాల ముసుగులో భూకబ్జాలు, దోపిడీలు చేస్తున్నారని అన్నారు. అన్ని కులాలు,మతాలతోకూడుకున్న సెక్యులర్ పార్టీకాంగ్రెస్ అని, కాంగ్రెస్ పార్టీ బ్రహ్మాండంగా పరిపాలన కొనసాగి స్తుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుం దని అన్నారు. అందరూ అంబేద్కర్ బాటలో నడుస్తూ మన హక్కులను మనం కాపాడుకోవాలన్నారు. వరంగ ల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గా కడియం కావ్యను అత్యధికమెజార్టీతో గెలిపించు కోవాలని అన్నా రు.నియోజకవర్గ ప్రజలను కంటికిరెప్పలా కాపాడు కుంటానన్నారు.ఈసమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేష న్ రాష్ట్రఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న,ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి,నాయకులుచింతకుంట్ల నరేందర్ రెడ్డి,సింగపురం వెంకటయ్య,బూర్ల శంకర్, రాపోలు మధుసూదన్ రెడ్డి, నీల గట్టయ్య,పోగుల సారంగపాణి,మామిడాల లింగా రెడ్డి, తోట వెంకన్న,చేపూరి వినోద్,నరసింహులు, వెంక టస్వామి,మునిగల రాజు, ఐలోని సుధాకర్, మార్క శ్రీనివాస్,గుజ్జరి రాజు,రాఘవరెడ్డి,గట్టు రమేష్,పెసరు సారయ్య, జీడి ప్రసాద్,స్వామి నాయక్, కిషన్ రాజ్, యాకయ్య, సంపత్ రెడ్డి, చాడ రాజకుమార్, మారపా క నాగరాజు,ఎల్మకంటి నాగరాజు, హాఫీజ్,మేకల మల్లే శం,యాట కనకయ్య, శంకర్,చల్లా తిరుపతి,పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూరు టౌన్: ఏప్రిల్ 14 (జనం సాక్షి)**తొర్రురు పట్టణ కేంద్రంలో అంబెద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన లిస్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సి రెడ్డి .ఈ సందర్భంగా లిఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు బలం ఇచ్చిన నాయకుడు పసిపాప లాంటి దేశానికి నడక నేర్పిన దార్శనికుడు ప్రజలందరూ ఒక్కటే అని నమ్మే సమాజహితుడు మన అంబేద్కరుడు అని కొనియాడారు.ఆర్థిక వేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహానీయులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకితమవుదాం అని అన్నారు.నేడు ఆయన జయంతి సంద ర్భంగా ఆయనను స్మరించుకుంటూ, ఆయన ఇచ్చిన రాజ్యాంగాన్ని ఆచరిద్దాం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం అని లిఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల పార్టీ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

## ఐక్యరాజ్యసమితి అంబెడ్కర్ పుట్టిన రోజును ప్రపంచ నాలెడ్జ్ రోజుగా ప్రకటించింది

## బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతమే దేశానికి దిశ నిర్దేశం



**బచ్చన్నపేట ఏప్రిల్ 14( జనం సాక్షి )** ప్రపంచంలోని అన్ని దేశాలకు సమన్వయకర్తగా ఉండే ఐక్యరాజ్య సమితి ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 ను ప్రపంచ నాలెడ్జి దినంగా ప్రకటించిందని ఎంత మేధావి అయితే ఇలాంటి పేరు వస్తుందని అదేవిధంగా భారతదేశానికి అంబేద్కర్ సిద్ధాంతమే దిశ నిర్దేశమని బచ్చన్నపేట యువ నాయకులు నల్లగోని వేణు. అఖిల్ మాల అన్నారు . డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా బచన్నపేట లో అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు అనంతరం మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ దిశా నిర్దేశంతోనే ఈ దేశ పరిపాలన నడవడిక కొనసాగుతుందని అంబేద్కర్ ని ఒక వర్గానికి మాత్రమే మరిమితం చేయటం సిగ్గు సేటు అన్నారు .ఈ దేశ ప్రజల కోసం తన ప్రాణాలను , కుటుంబాన్ని సైతం త్యాగం చేసి ఈ దేశానికి భారత రాజ్యాంగాన్ని రచించటం జరిగింది .ఆయన రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి మార్గదర్శకంగా భారత పరిపాలన కొనసాగుతుంది అని వారు అన్నారు ఈ కార్యక్రమలో నర్సింగ సాయి,రసూల్,రాకేష్ మాల,కార్తీక్ ,సూర్య ,సూర్యప్రకాశ్, చానిక్య ,వెంకటేశ్,స్టాలిన్,కాసర్ల సాయి తదితరులు ఉన్నారు. అనంతరం తమ్మడపల్లి లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల యువ నాయకులు అఖిల్ మాల,అజయ్ పద్మశాలి,నల్లగోని వేణు,కర్రె ప్రశాంత్,నవీన్,జెరిపోతుల సాయి తదితరులు పాల్గొన్నారు...

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,ఒడిసిఎంస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్



**ఖానాపురం ఏప్రిల్14జనం సాక్షి**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితం చిరస్మరణీయమైనదని, ఆయన దేశానికి చేసిన సేవలు లక్షల సంవత్సరాలైన దేశ ప్రజలు మరువబోరని ఆయనను నిరంతరం స్మరిస్తూనే ఉంటారని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,ఒడిసిఎంస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ అన్నారు.ఆదివారం ఖానాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరై వివిధ సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ ప్రకాష్ రావు మాట్లాడుతూ మండలప్రజలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిన్నతనంలోనే సామాజిక, ఆర్థిక కష్టాలు ఎదుర్కొన్నప్పటికి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్న లక్ష్యాన్ని ఆయన ఏనాడు విడనాడలేదని,అన్నిటిని ఎంతో ధైర్యంగా అధిగమించి భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారని తెలిపారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతత్వం ఆయన స్ఫూర్తితో రూపుదిద్దుకున్నాయని అన్నారు. అంబేద్కర్ తన జీవితాన్ని కుల వివక్షను రూపుమాపడానికి, అణగారిన వెనుక బడిన వర్గాలను సముద్ధరించేందుకు అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు .అణగా రిన, వెనుకబడిన వర్గాల విముక్తికి విద్య ఒక్కటే బలమైన సాధనమని ఆయన విశ్వసించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ మాద్గుల రాజు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండలపార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య,మర్రి రామస్వామి,బోడ పూలు నాయక్,తలగంపల ప్రభాకర్,పిసరీ వెంకన్న,బద్దెపూరి కుమార్, మర్రి ఏసు,సానాది స్వామి కుందన పెల్లి సుధాకర్ తలగంపల గణేష్ మర్రి సాలయ్య మర్రి దావీదు,గుండ్లపెల్లి విజయ్, మర్రి రాజాలు,మచ్చిక అశోక్,రామ సహాయం ఉపేందర్ రెడ్డి,మౌలానా, నెలమర్రి నాగరాజు,తోటకూరి కుమారస్వామి,రెంటాల హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అడ్డా జంక్షన్ వద్ద పండ్ల పంపిణీ కార్యక్రమం




**వరంగల్ ఈస్ట్ ,ఏప్రిల్ 14 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 33 ,39 సమ్మేళన డివిజన్ లో ఇసుక లారీల అడ్డ సర్కిల్లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి న్యాయ కోవిదుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 133వ జయంతి సందర్భంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. మాదాసు రాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించాలని ఇక్కడ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పరిచి ఇసుక లారీల అడ్డాను అంబేద్కర్ జంక్షన్ గా చేయాలని చిరకాల వాంఛ అని అన్నారు అందరి నాయకుల సమిష్టితో ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేయడమైతదని దీనిని ఎలక్షన్ తర్వాత కమిటీ వేసి ఆచరణలోకి తీసుకువస్తానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో 33 వ డివిజన్ బిజెపి నాయకులు మంద శ్రీనివాస్ .ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జిలకర వీరస్వామి. 39 వ డివిజన్ అధ్యక్షులు బోరిగం నాగరాజు. దళిత కార్యకర్తలు .ఎనగందుల పెద్ద కుమార్. కొంకటి శంకర్. పొనుగోటి జక్కన్న. కారంపూడి ఉమేష్. కలువాల రాహుల్ .పట్ల సాగర్ . మహమ్మద్ గౌస్ పాషా. కలకోట్ల రవి .బరుపట్ల జగన్. బరుపట్ల నాగరాజు. పట్ల మనోహర్. మహిళలు. యువకులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## ఎస్ఐ గోగికారి ప్రసాద్



**టేకుమట్ల.ఏప్రిల్14(జనంసాక్షి)**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని,అంబేద్కర్ ఏ ఒక్కరి వ్యక్తి కాదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అణగారిన వర్గాల ప్రజల అందరి వాడని ,ప్రపంచ దేశాలు గర్వించదగ్గ మహా మేధావి అని ఎస్ఐ గోగికారి ప్రసాద్ అన్నారు. ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య,అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమానికి ఎస్ఐ గట్ల సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు మహోన్నతమైనవి అని, అంబేద్కర్ ఆశయాల ను స్ఫూర్తిగా తీసుకొని యువత ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, అధ్యక్షులు బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సంగి రవి,ఎమ్మార్పీస్ మండల ఇన్చార్జి రేణికుంట్ల సంపత్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మారేపల్లి కొమురయ్య,ఆయా గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**పెద్దవంగర ఏప్రిల్ 14(జనం సాక్షి )**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మాణం చేసి భారతదే శంలో ప్రజలకు రాజకీయంగా సామాజికంగా రిజర్వే షన్లు కల్పించిన గొప్ప నాయకుడని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షులు ఈదురు ఐలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎక్స్ రోడ్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సం దర్భంగా మండల సెల్ చిలుక బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు.వారు మాట్లా డుతూ.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా ఆర్టికల్ 3 ద్వారా తెలం గాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలకుర్తి దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్య శర్మ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మాజీ సర్పంచులు చింతల భాస్కర్,గుగులోత్ పటేల్,గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా దశ్రు పోలేరు కృష్ణ మూర్తి లింగమూర్తి జటోత్ శ్రీనివాస్ పిఎసిఎస్ డైరెక్టర్ ఆనపురం రవి మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి ముజి బోధిన్, బెల్లంకొండ సోమ నర్సయ్య మండల గ్రామ యూత్ పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్, ఏప్రిల్, 14 (జనం సాక్షి)** భారత జాతి ముద్దుబిడ్డ భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తి బాబా సాయం ఆశయాల మేరకు మంచిగా చదువుకొని వినయ సంస్కారముతో ఆర్థికంగా ఎదిగిన నాడే ఆయన ఆశయాలను కొనసాగించిన వారమవుతామని అన్నారు. కుల వివక్ష పోవాలంటే దళితులు బాగా చదవాలి అని అంబేద్కర్ అన్నారని గుర్తు చేశారు. అదేవిధంగా వచ్చే సంవత్సరం లోపల మనమందరం ఘనంగా ఉత్సవం జరుపుకోవడానికి మంచి అంబేద్కర్ భవనాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇంత పెద్ద దేశంలో ఎంతోమంది మేధావులు ఉన్నప్పటికీ రాజ్యాంగాన్ని రాయడానికి ఆయనకు అవకాశం దక్కిందంటే క్రమశిక్షణతో చదివి దళిత బహుజనుల అన్ని వర్గాల వారిని దృష్టిలో ఉంచుకొని రాసిన రాజ్యాంగం నేడు మనకు ఒక దిక్సూచిగా మనం అభివృద్ధి చెందడానికి బాటలు వేస్తుందని అన్నారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన సందర్భంగా

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఘన నివాళి



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 14(జనంసాక్షి ):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి తనయుడు యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జనగామ జిల్లా కేంద్రంలోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క అత్యుత్తమ విద్యాభ్యాసం అట్టడుగు వర్గాలకు మద్దతు ఇవ్వడానికి అతనిని ప్రేరేపించిందని, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితమైన సంఘాలు, వార్తాపత్రికలను స్థాపించాడని అన్నారు. పాతుబడిన కుల వ్యవస్థను ధైర్యంగా సవాలు చేశారని గుర్తు చేశారు. స్వతంత్ర భారతదేశంలో అంబేద్కర్ తొలి న్యాయశాఖ మంత్రిగా నియమితులయ్యాడు. ఆయన భారత జాతి రాజ్యాంగాన్ని రూపొందించాడు. దేశాన్ని లౌకికవాద దేశంగా చేయడమే కాక, జాతీయ పతాకంలో ఆశోక ధర్మ చక్రం, మూడు సింహాల సూచనా అంబేద్కర్‌దే అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజమౌళి పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కల్యాణి మల్లారెడ్డి, కౌన్సిలర్ బొట్ల శ్రీను,మాజీ కౌన్సిలర్ గాదెపాక రామచంద్రం, మేడ శ్రీనివాస్,మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, బొట్ల నర్సింగరావు,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జాఫర్ షరీఫ్,బచ్చన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, ఎంపీటీసీ మెరుగు బాలరాజు,దూడల సిద్దయ్య గౌడ్,కైదాపురం రాజిరెడ్డి,మోర్తాల ప్రభాకర్, బక్క శ్రీను,సమ్మయ్య,గొలుసుల దుర్గేష్, జనార్దన్,మచ్చ ప్రవీణ్, బొరెల్లి సిద్దులు, నాగరాజు, స్టాలిన్,గంధమల్ల కమలాకర్,మధు, బృంగి భాస్కర్, ఆజాం, కట్ట కృష్ణ,బీర్ల సత్యనారాయణ, యాదగిరి, మధు, అశోక్, ఇస్మాయిల్, ఖాదర్ షరీఫ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అండాలు, మున్నీ బేగం, సుజాత, బనుక ప్రభాకర్, మారబోయిన ప్రకాష్, ప్రవర్ధన్,బైరగోని తదితరులు పాల్గొన్నారు.

## గంగారం లోక్ సభ ఎన్నికల ఇన్చార్జిగా సుంకరబోయిన మొగిలి



**గంగారం ఏప్రిల్ 14 (జనం సాక్షి)**మహబూబాబాద్ పార్లమెంటరీ గంగారం మండల ఎన్నికల ఇన్చార్జిగా నాపై నమ్మకంతో నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మాజీ కేంద్ర మంత్రివర్యులు మహబాబాబాద్ పార్లమెంటరీ ఎన్నికల ఇన్చార్జి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సూర్య కి నా ప్రత్యేక ధన్యవాదాలు మహబాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ పోలిక బలరాం నాయక్ అత్యంత భారీ మెజార్టీతో గెలుపొందుట నూటికి నూరు శాతం సాధ్యం గంగారం మండలంలో పార్లమెంటరీ ఎన్నికలలో ( హస్తం) గుర్తు చేతి గుర్తుకి ప్రతి ఒక్కరూ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీనీ సాధించుటలో ప్రతి ఒక్కరం పాలుపంచుకొని ఈ విజయాన్ని సాధించి తెలంగాణ తల్లి అమ్మ సోనీ అమ్మకు కానుకగా ఇవ్వాలని ప్రతి ఒక్కరిని వేడుకుంటున్నాను నా వంతుగా నేను గంగారం మండలంలో అత్యంత మెజారిటీతో బలరాం నాయక్ చేతి గుర్తుకు పట్టం కడుతామని ప్రతిజ్ఞ చేస్తున్నాను తెలిపారు

# అగ్నిమాపక కేంద్రంలో స్టాల్ ఏర్పాటు



**ఖానాపూర్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)**అగ్నిమాపక శాఖ వారోత్సవాలను పురస్కరించుకొని అగ్నిమాపక కేంద్రంలో స్టాల్ ఏర్పాటు చేశారు. ఆదివారం ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈనెల 14 నుండి 20వ తారీకు వరకు అగ్నిమాపక శాఖ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాల సమయంలో నివారిం చవలసిన పద్ధతులను ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన పరచనున్నట్లు ఆయన వివరి ంచారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ముబీన్, శంకర్, సత్తన్న, దిలీప్‌తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలు ముమ్మరం

**ఖానాపూర్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)**ఎన్నికల నియమావలిని పురస్కరించుకొని వాహన తనిఖీలను స్థానిక పోలీసులు ముమ్మరం చేశారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద సిఐ సైదారావు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని నిలిపి వాహన ధృవ పత్రాలతో పాటు పూర్తిస్థాయిలో తనిఖీ చేశారు. అపరాధ రుసుములు ఉన్న వాహనాలను అపరాధ రుసుములు చెల్లింపజేశారు. సీఐ తో పాటు సర్కిల్ పరిధిలోని ఎస్సైలు జి.లింబాద్రి, ఆర్.శంకర్, కృష్ణ సాగర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్ కు నిజమైన నివాళి



**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 14 , ( జనం సాక్షి) :**రాజ్యాంగపరిరక్షణే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు నిండు మనసుతో మనమిచ్చే నిజమైన నివాళిఅని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్, జిల్లా నాయకులు అక్కెనపల్లి బాలరాజు, తాటికొండ సురేష్ కుమార్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ ముందుగల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజికన్యాయమే నినాదంగా, భిన్నత్వంలో ఏకత్వమే విధానంగా, లౌకిక వాదాన్ని కాపాడటమే లక్ష్యంగా, అణగారిన వర్గాల అభ్యున్నతే ఆదర్శంగా,సమసమాజ నిర్మాణమే నిజమైన సందేశం గా,సమాఖ్య స్ఫూర్తిని కాపాడటమే తక్షణ కర్తవ్యంగాప్రపంచంలోనే అతిపెద్దరాజ్యాంగాన్ని సగర్వంగాఅందిం చిన విశ్వమానవుడు భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబే ద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ చూపిన బాటలో నే మన తెలంగాణ రాష్ట్రాన్ని మనం తెచ్చుకున్నం అని అన్నారు.రాష్ట్ర సచివాలయానికి సగర్వంగా బీ.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకుని,ప్రపంచంలోనే ఎత్తయిన విగ్రహాన్ని ఎంతో ఘనంగా ఆవిష్కరించుకున్నామని అన్నారు. అంబేద్కర్ ఆలోచనలు విశ్వజనీనం వాటిని అక్షరాల ఆచరించడమే మనందరి లక్ష్యమని అన్నారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ చేయాలని అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిం చుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్ నాయకులు ఆకుల కుమార్, అక్కెనపల్లి బాలరాజు, తాటికొండ సురేష్ కుమార్, కనకం గణేష్, మహేందర్ రెడ్డి,పొన్నం రంజిత్ కుమార్, గొడుగు సంజీవ, బాబు, మారేపల్లి ప్రసాద్,చింత శ్రీనివాస్, మాతంగి దేవయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.రాజ్యాంగ పరిరక్షణకై సమిష్టిగా కృషి చేద్దాం –..జనసేన ఇంచార్జ్ గాదె పృథ్వి రాజ్యాంగ పరిరక్షణకై ప్రతి పౌరుడు బాధ్యతగా చేద్దామని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్ర హానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ మేధావి అన్నారు.బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికై,నిమ్నజాతి హక్కులకై నిరంతరం పోరాడి న మహనీయులని పేర్కొన్నారు.రాజ్యాంగ పరిరక్షణకై అన్నివర్గాలు సమిష్టిగా పోరాడి అంబేద్కర్ ఆశయాల సాధనకై కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జన సైనికులు మహమ్మద్ రజాక్,మునిగాల పవన్, అక్కేన పల్లి సాయి,ప్రశాంత్,గ్యార బన్నీ, నితీష్ తదితరులు పాల్గొన్నారు...బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలుస్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రం నియోజకవర్గ కార్యా లయంలో అసెంబ్లీకన్వీనర్ ఐలోని అంజిరెడ్డిఆధ్వర్యం లో భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133 జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పెద్దవంగర ఏప్రిల్ 14(జనం సాక్షి )**భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్ మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల ఓసి నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ మిఠాయిలు పంపిణీ చేశారు. తరువాత వారు మాట్లాడుతూ .భీంరావ్ రాంజీ అంబేద్కర్ (డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గా సుపరిచితుడు ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి ఇతను కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడు. 1956లో ఇతను బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకు న్నారు. 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణాంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మర ణీయంగా నిలిచిన నాయకుడు.ఇతను చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి"గా జరుపుకుం టారు. అని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ సయ్ యక్త కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, మండల ప్రధాన కార్యదర్శి పొడశెట్టి సైదులు గౌడ్ ఎస్ టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ జాను,టైన్ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీసు హరికృష్ణ,సీనియర్ నాయకులు సంక పెల్లి రవీందర్ రెడ్డి,మండల సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, దుంపల ఉప్పలయ్య, జాటోత్ వెంకన్న, శ్రీరం జగదీశ్ రెడ్డి, ముద్దసాని రవి, మంజుల,సంపత్ యాకన్న, నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్134వ జయంతి వేడుకలు



**ఖానాపురం ఏప్రిల్14జనం సాక్షి** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుఎడ్ల జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134వ జయంతి పురస్కరించుకొనిఅంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు ముస్తఫా, మండల నాయకులు దేవినేని వేణు, పల్నాటి శ్రీను, విద్యాసాగర్, శ్రీనివాస్, రాజు, నవీన్ గౌడ్, ఎంపీటీసీ పూల్ సింగ్, మండల యువజన అధ్యక్షుడు రాజు, సాంబయ్య, రాములు,అన్ని గ్రామాల అధ్యక్షులు సీనియర్ నాయకులు తాజా మాజీ సర్పంచ్, ఎంపిటిసిలు, సభ్యులు, మాజీ వార్డ్ నెంబర్లు.దళిత సంఘాల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.